అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు
ఆర్థిక సాయం అందించిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప : ఇటీవల అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ శుక్రవారం ఆర్థిక సాయం అందచేశారు. ఏ.ఆర్.ఎస్.ఐ కె.రామ మోహన్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రూ.2.25 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందచేశారు. ఇందులో పోలీసు వితరణ నిధి నుండి రూ.2 లక్షలు, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ. 25 వేల మొత్తాన్ని ఆర్థిక సాయంగా అందచేశారు. ప్రొద్దుటూరు వన్ టౌన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన టి.సుదర్శన్ సతీమణి టి.సువర్ణకు రూ.2 లక్షలు, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25 వేలు అందచేశారు. వాటర్ బాయ్‌గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన పి.రెడ్డెయ్య సతీమణి పి.తులశమ్మకు రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందచేశారు. ఇందులో పోలీసు వితరణ నిధి నుండి రూ. 2 లక్షలు, విడో ఫండ్ రూ. 50 వేలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. పిల్లల చదువులకు, కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్ పాల్గొన్నారు.

దుష్టత్రయానికి బుద్ధి చెబుదాం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ, ఏపీ సీఎం జగన్, మాజీ సీఎం చంద్రబాబు (దుష్టత్రయం)లకు బుద్ధి చెబుదామని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. వేంపల్లెలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనరు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని తుచ తప్పకుండా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం గిట్టుబాటు కాక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో రైతుల ఆర్థికాభివృద్ధి 3వ స్థానంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందన్నారు. అప్పుల ఊబి నుంచి రైతులను గట్టెక్కించేందుకు రూ.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఏడాదికి రూ.6వేలు చొప్పున ఏడాదికి రూ.72వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఇక విభజన అంశాలు కూడా పూర్తిస్థాయిలో నెరవేరుస్తామన్నారు. ఇందులో ప్రధానంగా ఏపీకి ప్రత్యేకహెూదా, పోలవరం నిర్మాణ బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, కడపకు ఉక్కు పరిశ్రమ, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధికి బుందేల్‌కండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ వంటి వాటికి ప్రాధాన్యతనిస్తామన్నారు. పైన పేర్కొన్న ఆరు సూత్రాలు బ్రహ్మాస్త్రంగా పాశుపతాస్త్రంగా గాండీవంగా వీటితో పోలిస్తే టీడీపీ, బిజెపి, వైసీపీ మేనిఫెస్టోలు దిగదుడుపు అన్నారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, ఉత్తన్న, రామకృష్ణ,అమర్‌నాథరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర, శ్రీకాంత్, నామా వినయ్‌లు పాల్గొన్నారు.

అందుబాటులోకి ల్యాబొరేటిస్ సేవలు

ఎమ్మెల్యే చొరవతో రూ.50లక్షలు మంజూరు
ప్రారంభమైన భవన నిర్మాణం పనులు -డిసెంబర్ నాటికి పూర్తి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి రాణివనం ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో రూ.50లక్షల వ్యయంతో బిపిహెచ్‌యు (బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి వినతి మేరకు జిల్లా కలెక్టర్ తన పరిధిలోని ప్రత్యేక నిధులను మంజూరు చేయడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు పర్యవేక్షణలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఎర్రగుంట్ల పారిశ్రామిక ప్రాంతంగా పేరుగడించిన నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఇక్కడ నివసిస్తున్నారు. వీరు చిన్నపాటి వ్యాధులకు సైతం ల్యాబ్ పరీక్షల నిరీక్షల నిమిత్తం ప్రొద్దుటూరుకు వెళ్లాల్సి వస్తోంది. వైద్యులు సైతం ప్రతి అంశానికి ల్యాబ్ పరీక్షల నివేదికలపైనే ఆధారపడి ఉండడంతో వ్యాధిగ్రస్తులు పరీక్షల ఫీజులకు పెద్ద మొత్తాలను చెల్లించాల్సి వస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో చర్చించి నిధుల మంజూరుకు మార్గం సుగుమం చేశారు. టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టరు డిసెంబరు నాటికి భవన నిర్మాణం పనులను పూర్తి చేయాల్సి ఉంది. పిదప ఇక్కడ ల్యాబ్ పరికరాలను అమర్చి సేవలను అందుబాటులోకి తేనున్నారు. కాగా ఇక్కడ కొనసాగుతున్న పనులను ఆర్అండ్‌బి ఏఈ అభిలాష్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను సకాలంలో పూర్తి చేసి వైద్య ఆరోగ్యశాఖకు భవనాన్ని అప్పగిస్తామన్నారు. నాణ్యత లోపించకుండా పనులు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఉద్దేశ్యం నెరవేర్చండి -విలువలతో విధులు నిర్వహించండి
మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్‌రావు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏ ఉద్దేశ్యం తో అయితే ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చినదో ఆ లక్ష్యంను నెరవేర్చాలని జిల్లా మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్‌రావు హితవు పలికారు. శుక్రవారం సచివాలయ ఉద్యోగుల నాలుగవ రోజు ముగింపు కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగుల కు ఇచ్చే శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన పాలన అందించాలంటే సచివాలయం సిబ్బంది ఉన్నత విలువలతో క్రమ శిక్షణతో, ప్రజలకు జవాబుదారీగా ఉంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి అందేలా భాధ్యతతో కృషి చేసినప్పుడే అటు ప్రభుత్వ లక్ష్యం, అదే సమయంలో ప్రజల సమస్యలు నెరవేరుతుందన్నారు. శిక్షణ ద్వారా అనేక అంశాలపై పట్టు సాదించ వచ్చుఅన్నారు. విధులు పట్ల మరింత విషయ పరిజ్ఞానం ను పొంది నీతి, నిజాయితీతో కూడిన పాలనను ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సచివాలయం ఉద్యోగులకు శిక్షణ పొందిన సర్టిఫికెట్‌లను మాస్టర్ ట్రైనర్ ప్రదానం చేశారు.

అత్యాధునిక వసతులతో 24 గంటలు వైద్య సేవలు: వైద్యాధికారి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక వసతులతో 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారి మధుశేఖర్ తెలిపారు. సిద్దవటం 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, దంతవైద్యులు వంటి అనుభవజ్ఞులైన వైద్యులు వున్నారన్నారు. గర్భిణీకు స్కానింగ్ సౌకర్యం, ఫుల్లీ ఆటోమేటెడ్ అనలైజర్, ఈఎస్ఆర్ మిషన్, బయో కెమిస్ట్రీ అనలైజర్, గర్భిణీలకు యుఎస్టి స్కానింగ్, రోగులకు భోజన సదుపాయం అత్యవసరసేవలు వైద్యుల పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. రాత్రి వేళల్లో కూడా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. వాతావరణంలోని మార్పుల వల్ల జ్వరాలు సోకే అవకాశం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరం సోకిన వెంటనే వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకుని వైద్యసేవలు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన తెలిపారు.

అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి:సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీ పరిధిలోని వెంచర్లు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడులు కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ పరిధిలోని 667, 668-1, 2, 3, 4 సర్వే నెంబర్లలో గల భూమిలో అక్రమంగా వెంచర్లు వేస్తున్నారని, ఈ సర్వే నెంబర్లలో గల ల్యాండ్ కన్వర్షన్ కాకుండా వెంచర్లు వేస్తున్నారని తెలిపారు. వీటిని తొలగించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై నిభంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)గా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాయింట్ సెక్రటరీ ఎస్.మహబూబ్ షరీఫ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా పనులను పరిశీలించిన జీవీ శ్రీనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:-నేడు శనివారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమ పనులను వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథ్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా, వైసీపీ నాయకులు పరిశీలించారు.పీలేరు లో జరిగే ఈ మెగా జాబ్ మేళా భారీ స్థాయిలో జరుగుతుందని తెలిపారు. పీలేరు మాజీ శాసనసభ్యులు జీవి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మెగా జాబ్ మేళా జరుగుతుందని ఈ జాబ్ మేళాలో 26 కంపెనీలు పాల్గొంటారని దాదాపు 3 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులకు భోజన వసతి కూడా కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషిచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని హబీబ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులను కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్సీ దేవగుడి

విశాలాంధ్ర- జమ్మలమడుగు : రాష్ట్రంలోని రైతులను, కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అన్నారు. జమ్మలమడుగు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ రాయలసీమలో మరి ముఖ్యంగా కడప జిల్లలో ఇప్పటి వరకు వర్షం చినుకులేని కారణంగా రైతులు భూమిలో విత్తనాలు వేయలేదు. పైరులేని కారణంగా రైతు కూలీలకు వ్యవసాయ పనులు లేని కారణంగా రైతు కూలీలు తమ తమ గ్రామాలలో గత్యంతర పరిస్థితులలో రైతుపనులు ఏమి లేని కారణంగా రైతు కూలీలు ఉపాది హామీ పనికి వెళ్ళుతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ఉపాధి కూలీలకు శాపంగా మారింది. జూన్ 16 వతేది నుండి ఇప్పటి వరకు అనగ గత 9 వారాలుగా ఒక వారం డబ్బులు కూడా చెల్లించలేదు. మహిళా కూలీలు డ్వాక్రా డబ్బులు కట్టలేకపోతున్నారు. పిల్లలు ఫీజులు కట్టుటకు ఇబ్బంది పడి అప్పులు చేసుకుంటున్నారు. జిల్లాలో ముఖ్యమైన పండుగ నాగల చవితి కూడా చేసుకోలేక పోయినారు. జూలై నెలలో కేంద్రప్రభుత్వం ఉపాది హామి పథకం కు సంబందించిన 400 కోట్ల వరకు గ్రాంట్ విడుదల చేస్తే ఒకరోజు వేతనం కూడా చెల్లించలేక పోయిన డ్వామా పీడీ మేము ఏప్పటికి అప్పుడు డబ్బులు చెల్లిస్తున్నాము అని చెబుతుంటే క్రింది ఉద్యోగస్తుల పైన కూలీలు ఒత్తిడి చేస్తున్నారు పీడీ చెబుతున్నది ఎంతవరకు నిజం అనేది అర్థం కావడం లేదు. కానీ ఒకప్రక్క మెటిరియల్ పేమెంటు కాంట్రాక్టులకు చెల్లిస్తున్నారు. కూలీలు కష్టపడితే తప్ప మెటీరియల్ పేమెంటు రాదు. ఏ కూలీల వలన కష్టంచేస్తే మెటిరియల్ పేమెంటు వస్తే కూలీలను పస్తూ పెట్టి కాంట్రాలను మేపడం ఎంతవరకు న్యాయమో ఈ ప్రభుత్వం అధికారులు జవాబు చెప్పాలన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే శ్రమ జీవులకు రావలసిన రైతులకు రావలసిన వేతనాలు చెల్లించి అసలే వర్షాభావ పరిస్థితుల వలన వలసలు ఆపాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన 100 పని దినాలను అదనంగా 50 రోజుల పని దినాలను పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు. కరెంట్ బిల్లుల పేరుతో సర్పంచులు అనుమతి లేకుండా ఇతర అవసరాలకు మళ్ళించడం జరిగినది. గ్రామాలలో అభివృద్ధి "టీడీపీ" పాలనలోనే జరిగింది.(రోడ్లు, వీధిలైట్లు) కనీసం గ్రామాల్లో పనిచేయు పారిశుద్ధ కార్మికులకు కేవలం 6000 రూపాయలు కూడా చెల్లించలేదు. 2022 ఏప్రిల్ నెల నుండి జీతాలు చెల్లించడం లేదు. వారి జీవన పరిస్థితులు చాలా ఇబ్బందుల్లో ఉన్నాయి. వాలంటీర్లకు మాత్రం ఒకటో తేదీనే జీతాలు వేస్తూ సన్మానాలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎవరు ముందుకు వచ్చి చేయలేని పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు న్యాయం చేయాలన్నారు. టిప్పర్ల ద్వారా కాకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తే కరువుతో పని లేక ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోండి. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ రెడ్డి, హనుమంతు నాయక్, శ్రీనివాసులు రెడ్డి, రాజారెడ్డి, మల్లారెడ్డి, ఆలీ, రామిరెడ్డి, శ్రీనివాసులు, చెన్నయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

నీటిని ఆదా చేద్దాం-భావి తరాలకు భరోసా ఇద్దాం: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: నీటిని ఆదా చేద్దాం-బావి తరాలకు భరోసా ఇద్దాం అంటూ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. జలశక్తి అభియాన్ కార్యక్రమం లో భాగంగా పులివెందుల పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీని శుక్రవారం ఆయనతో పాటు మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు ప్రారంభించారు. కళాశాల వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ పాత సత్రం పాఠశాల, పాత బస్టాండ్‌ల మీదుగా పూల అంగళ్ల వద్దకు చేరుకున్న విద్యార్థినిలు పూల అంగళ్ళ కూడలిలో మానవహారంగా ఏర్పడి నీటి ఆదా పైన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సరైన సమయంలో వర్షాలు పడక పోవడానికి కారణం మానవ తప్పిదాలే అన్నారు. నీరు లేకుంటే కోటి జీవ ప్రాణులకు ప్రశ్నర్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వాటికి నీరు పోసి వనాలు గా చేయడం, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవడం, వాన నీటిని ఒడిసి పట్టి, కరువు రాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భరోసా ఇస్తూ జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల పిఆర్ఓ బాలనారాయణ, కళాశాల అధ్యాపక బృందం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

కడప నగరంలో 32వ షోరూంగా ప్రారంభమైన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్
ప్రారంభోత్సవానికి హాజరైన సినీనటి పూజాహెగ్డే -పెద్దఎత్తున తరలివచ్చిన అభిమానులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలో శుక్రవారం సౌత్ఇండియా షాపింగ్‌మాల్ వారి 32వ షోరూం అంగరంగ వైభవంగా సినీ నటి, రాజకీయ నాయకులతో అభిమానుల మధ్య పూజా కార్యక్రమాలతో మేళతాళాలతో ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రముఖ సినీ తార పూజాహెగ్డే హాజరై ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం సౌత్ఇండియా షాపింగ్‌మాల్ సర్వాంగ సుందరంగా రూపొందించిన గోల్డెన్‌ట్రెడ్ కేటలాగ్‌ను ఆమె ఆవిష్కరించారు. షాపింగ్‌మాల్‌లో ఉన్న మూడంతస్తులలో ఏర్పాటు చేసిన వస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కడప నగరంలో సరికొత్తగా ప్రారంభించిన సౌత్ఇండియా షాపింగ్‌మాల్‌లో అన్ని వయసుల వారిని అలరించే అద్భుతమైన, ఆకట్టుకునే విధంగా వస్త్రాలు ఉన్నాయని ప్రశంసించారు. సాంప్రదాయశైలి మొదలుకొని అధునాతన జీవనశైలిని ప్రతిబింబించే విధంగా వస్త్రాలను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ వస్త్రాలు కడప జిల్లాకే కాకుండా రాయలసీమ వాసులకందరికీ నచ్చే విధంగా యాజమాన్యం ఏర్పాటు చేశారని ప్రశంసించారు. రానున్న పండుగలు, వివాహాల సీజన్లలో పెద్ద ఎత్తున ప్రజలు కొనుగోలు చేయాలని సూచించారు. సౌత్ఇండియా షాపింగ్‌మాల్ డైరెక్టర్ సురేష్ శీర్ణా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక బ్రాండ్‌గా ముద్ర వేసుకున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ముఖ్యమైన కేంద్రాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించబోతోందని కొనుగోలుదారులకు నాణ్యతతో కూడిన సర సమైన ధరలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరో డైరెక్టర్ పీవీఎస్ అభినయ్ మాట్లాడుతూ సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో ధర్మవరం, ఆరని, ఉప్పాడ, పోచంపల్లె, గద్వాల్ వంటి వెరైటీలతో కూడిన పట్టువస్త్రాలను, సొంత మగ్గాలపై నేసే పట్టు వస్త్రాలు మా ప్రత్యేకత అన్నారు. సినీ నటి

పూజాహెగ్డేను చూసేందుకు నగర ప్రజలు ఉదయం నుంచే పెద్ద ఎత్తున షాపింగ్‌మాల్ నందు గుమిగూడి కేరింతలతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం వైసీపీ కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి హాజరై షాపింగ్‌మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాకేష్, కేశవ్, పెద్ద ఎత్తున కార్పొరేటర్లు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

12న తిరుపతిలో రాయలసీమ పొలికేకకు తరలి రావాలి
డాక్టర్ కుంచం పిలుపు

విశాలాంధ్ర-పులివెందుల: వచ్చేనెల సెప్టెంబరు 12వ తేదీన తిరుపతిలో రాయలసీమ పొలికేక నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు సీమ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 17వ తేదీన కర్నూలు నగరం రాజవిహార్ సెంటరు వద్ద అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సీమ పొలికేకకు అశేష జనవాహిని తరలిరావడంతో దిగ్విజయమైందన్నారు. అదే తరహాలో తిరుపతిలోనూ పొలికేక నిర్వహించేందుకు కసరత్తు చేపట్టానన్నారు. ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం లేదా సీమను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడం అన్న అంశంపై ఈ సభ వేదికకానుందన్నారు. తాను మొదటి నుంచి చెబుతున్న అంశాలపైనే ప్రత్యేక రాష్ట్రంపై ఉద్యమాలను చేస్తున్నానన్నారు. సీమ ద్రోహులకు ప్రజలు సమాధి కట్టేకాలం రాకముందే కళ్లు తెరవాలని కోరుతూ రాయలసీమ పొలికేక పేరిట బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నానన్నారు. మన త్యాగాలతో సర్కారు ప్రాంతవారు బోగాలు అనుభవిస్తుండటం శ్రేయస్కరంకాదన్నారు. రాయలేలిన రతనాసీమగా మార్చడమే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. మన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక రాష్ట్రమే ఏకైక మార్గమన్నారు. కావున రాయలసీమ పొలికేకకు సీమ ప్రాంతంలోని ప్రజలందరూ తండోపతండాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని కుంచం విజ్ఞప్తిచేశారు.

కంప్యూటర్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన
రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కం సెక్రెటరీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ సెంటర్ మరియు ఉర్దూ గ్రంథాలయం ను రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కం సెక్రెటరీ డాక్టర్ ఎస్. అయ్యూబ్ హుసేన్ ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కడప నగరం, రవీంద్ర నగర్ లోని కంప్యూటర్ సెంటర్ మరియు ఉర్దూ గ్రంథాలయంను సందర్శించి మాట్లాడారు. ప్రజలు ఉచిత కంప్యూటర్ సెంటర్ మరియు ఉర్దూ గ్రంథాలయం సేవలను సద్వినయోగం చేసుకోవాలని, 10 వ తరగతి లో ఉత్తీర్ణులై 40 సంవత్సరాల లోపు వారు 90 రోజుల డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు ఉచితంగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు.

కోడివారి పెళ్లిసందడిలో పాల్గొన్న తనూజారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు :-పీలేరు పట్టణం తిరుపతిరోడ్డులోని టిటిడి కల్యాణ మండపంలో కోడివారి పెళ్లిసందడిలో ముఖ్యఅతిధిగా తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారికిషోర్ కుమార్ రెడ్డి,సతీమణి నల్లారి తనూజారెడ్డి పాల్గొన్నారు.కెవి పల్లి మండలం స్వరకాయల పేటగ్రామం కుప్పం వారిపల్లెకు చెందిన కె శోభారాణి,కె వెంకట రమణరెడ్డి దంపతుల కుమార్తె కె తేజారెడ్డి, తిరుపతి కొర్లకుంట మారుతి నగర్ కు చెందిన బి సరస్వతి,బి మునిరెడ్డి ల కుమారుడు బి యశ్వంత్ కుమార్ రెడ్డి,వివాహమహెూత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించిన నల్లారి తనూజారెడ్డి ఆమె రాకతో కెవిపల్లి,పీలేరు మండలాల నుండి టీడీపీ శ్రేణులు, ప్రముఖులు నాయకులు కార్యకర్తలు, నల్లారి అభిమానులు పోటెత్తారు.

బిపి మండల్ 105 జయంతి సదర్భంగా ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బీసీ రిజర్వేషన్ల పితామహుడు, సామాజిక సూత్రధారి, మండల్ కమిషన్ ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ 105వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ 46వ డివిజన్ ఇంచార్జ్ భరత్ కుమార్, 44వ డివిజన్ ఇంచార్జ్ పఠాన్ ఖాజా పీర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యధిక జనాభా కలిగిన వంటి బీసీలకు సామాజిక, ఆర్థిక అంశాలలో అభివృద్ధి కల్పనకు కృషిచేసి, బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు మండల్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, బ్రహ్మయ ఆచారి, సంజీవ్, లక్ష్మీ నరసింహ, అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బందిపై దాడికి యత్నం
అడ్డుకోబోయినబౌట్ పోస్టు ఏఎస్ఐ ని బెదిరించిన వైనం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి జిల్లా ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్, నర్సు సిబ్బందితో పాటు ఔట్ పోస్టు ఏఎస్ఐపై పోలీసుల సాక్షిగా గాంధీ పురం యువకులు అర్థ రాత్రి సమయంలో దాడికి యత్నించడం శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు, ఔట్ పోస్టు ఏఎస్ఐ గణపతి కథనం మేరకు మదనపల్లి పట్టణంలోని గాంధీపురం నుంచి రక్త గాయంతో ఓ మహిళను కొందరు గురువారం అర్థ రాత్రిలో ఆస్పత్రికి తీసుకు వచ్చారు. రోగి అడ్రెస్ వివరాలు అడిగి ఏమి జరిగిందో చెప్పాలని వైద్య సిబ్బంది కోరడంతో బాధితురాలి తరపున వచ్చిన కొందరు యువకులు సిబ్బందికి సమాధానం ఇచ్చారు. వారు ట్రీట్మెంట్ ఇచ్చేలోపే బూతులు మాట్లాడరని అత్యవసర విభాగం వైద్యులు, సిబ్బంది ఆరోపించారు. అసభ్య పదజాలంతో దూశించి పోలీసుల సమక్షంలోనే దాడికి తెగబడడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు స్పందించి దాడికి యత్నించి అసభ్య పదజాలంతో మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్, 2 టౌన్ సీఐ మురళీకృష్ణ ను వివరణ కోరగా ఆస్పత్రి సిబ్బంది రిటర్న్ పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు

అమ్మవారికి వెండి ఆభరణాల బహుకరణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్టమల్లేశ్వరాలయంలో వెలసిన పార్వతీదేవి అమ్మవారికి వెండి ఆభరణాలను కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి బహుకరించారు. వరలక్ష్మీదేవి వ్రతం పురస్కరించుకుని ఆలయంలో ఈ ఆభరణాలను ఆయన కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం అర్చకులు మఠం రుద్రస్వామికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారికి వెండి వస్తువలను బహుకరించి మొక్కుతీర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సభ్యుడు పొట్టిపాటి మాధవాచారి, అర్చకులు పాల్గొన్నారు.

31న వాహన వేలంపాట

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల స్టేషన్ పరిధిలో నాటుసారాయి కేసులో పట్టుబడిన ఒక ద్విచక్ర వాహనానికి ఈ నెల 31వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు సెబ్ సీఐ రామాంజ నేయులు తెలిపారు.జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో స్టేషన్, సూపరిండెంట్ వారి ఉత్తర్వుల మేరకు ఉదయం 11గంటలకు వేలం పాటు ఏర్పాటు చేస్తామన్నారు. వేలంపాటలో వాహనం దక్కించుకున్న సదరు వ్యక్తి వేలంపాట డబ్బులతో పాటు జీఎస్టీ కూడా చెల్లించాల్సి ఉందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక సెబ్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

అలుపెరగని నిరంతర యోధుడు
ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈనెల 27న గుంటూరులో జరగనున్న ముస్లిం ఐక్యవేదిక సమావేశాన్ని విజయవంతం చేయాలనే దృఢ సంకల్పంతో గత నెల రోజుల నుంచి అలుపెరగకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి దాదాపుగా వివిధ పార్టీలకు చెందిన 200 మందిని వ్యక్తిగతంగా కలిసి ఆహ్వాన పత్రాలను అందజేసి అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు కలిసి గుంటూరులో ముస్లిం ఐక్యవేదిక సమావేశాన్ని విజయవంతానికి అలుపెరుగని చేస్తున్న ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింలు, మేధావులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముస్లింల ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలను చర్చించి తమ హక్కుల కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు స్థానిక నాక్ భవనంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు కల్పించనున్నట్లు నాక్ అసిస్టెంటు డైరెక్టరు రాకేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలోని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో ప్రారంభంకానున్న ఉచిత నైపుణ శిక్షణా కార్యక్రమాలల్లో భాగంగా సాఫ్ట్‌వేర్, సొల్యూషన్స్ నంస్థ ద్వారా డ్రోన్ టెక్నాలజీ నందు, వెల్ స్పింగ్స్ కంపెనీ నందు దరఖాస్తులను ఆహ్వానించామన్నారు. కడప జిల్లా వారు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత నిరుద్యో యువతకు స్కిల్ కాలేజ్ ద్వారా పైన తెలిపిన వృత్తి విద్యా కోర్సులలోఉచిత శిక్షణ అందిస్తారన్నారు. ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిటెక్ చదివిన అభ్యరుథలకు నాక్ నందు ఎంపిక నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 28వ తేదీన న్యాక్ భవనం నందు జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9640015507,, 9000517637 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

సజ్జల దృష్టికి సర్పంచుల సమస్యలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సర్పంచులకు సహకరించాలని కొత్తపల్లె సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కడప పర్యటనలో ఉన్న సజ్జలను కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తపల్లె పంచాయతీలోని 13వ వార్డులో జరిగిన ఉప ఎన్నికల్లో కొనిరెడ్డి హర్షవర్ధన్ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. వార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సంధర్భంగా కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధుల సద్వినియోగానికి సర్పంచులకు అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై సజ్జల సానుకూలంగా స్పందించారు.

త్వరితగతిన గృహాలను పూర్తిచేయాలి:ఓఎస్డీ

విశాలాంధ్ర-లింగాల: త్వరితగతిన గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గృహ నిర్మాణంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణం చేపట్టిందన్నారు. అధికారులు లబ్దిదారులతో సమన్వయం చేసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తూ గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ప్రారంభించి మొదటిదశ బిల్లులు తీసుకున్న వారు ఇప్పుడు గృహాలను పూర్తిచేసుకుంటామని ముందుకు వస్తే వారికి కూడా ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో చెల్లించిన బిల్లులను మినహాయించుకుని ఇప్పుడు తదుపరి బిల్లులను మంజూరు చేస్తామన్నారు. అలాగే ఇంటి పైకప్పు లీకేజీ సమస్య ఉన్న వారు కొత్తగా స్లాబ్ వేసుకుంటామని ముందుకు వస్తే రూ.40వేలు చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో స్పెషలాఫీసరు మల్లికార్జున, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, అధికారులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కమలాపురం : కడప తాడిపత్రి జాతీయ ప్రధాన రహదారి సమీపంలోని పాపాఘ్ని నది అప్రోచ్ రోడ్డు వద్ద బైక్ గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలయాన్ని స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. పాపాఘ్ని నది అప్రోచ్ రోడ్డు వద్ద బైక్ ఈ ఘటన తెల్లవారుజాముున 3 గంటలకు జరిగినట్లు తెలుస్తున్నది, తీవ్రంగా గాయమైన యువకుడిని 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించడం జరిగింది, అయితే ఏడు 30 నిమిషములకు మృతి చెందాడు. మృతిని పేరు ఖలీల్ భాష(31) డోన్ నియోజకవర్గం చెందిన వ్యక్తి, గుర్తించారు. అన్నమయ్య జిల్లా గాలివీడులో నీటిపారుదల శాఖలో పనిచేస్తున్నట్టు తెలిసింది. కమలాపురం ఎస్ఐ చిన్న పెద్దయ్య కడపరిమ్స్‌కు చేరుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేయడం జరిగింది.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా

నేత్రదానం మహా దానం: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: నేత్రదానం మహాదానమని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో వేములలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఒక సమావేశం లో పాడా ఓఎస్‌డి అనీల్ కుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ సాంబశివా రెడ్డి, జడ్పీటీసీ బయపు రెడ్డి, ఎంపీడీఓ విజయ రాఘవ రెడ్డి,వైకాపా నాయకులు వెంకటనారాయణ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతులమీదుగా నేత్రదాన అవగాహనా గోడ పత్రాలు ఆవిష్కరణ చేసి 38 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానం మహాదానం అని, ఈ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను విజయవంతం చేయాలని,ఈ పుణ్యకార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా అలవరచుకొని అంధ రహిత సమాజం కోసం పాటు పడాలన్నారు. సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం మరణించిన వ్యక్తి నుండి మాత్రమే సేకరించి అంధత్వం తో బాధపడుతున్న వారికి అమర్చడం జరుగుతుందన్నారు. కావున కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరిస్తామన్నారు. ఒక వ్యక్తి నుండి సేకరించే కార్నియాలను ఇద్దరు అంధులకు అమర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని శాఖల సిబ్బంది, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ శివప్రియకు ఘనసత్కారం

విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలి - జడ్పీటీసీ బాలయ్య

సమాజ హితం కోసం కృషి - డీఎస్పీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికైన మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామానికి చెందిన శివప్రియారెడ్డికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మార్తల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య సారథ్యంలో ఘనసత్కారం లభించింది. గ్రామానికి చెందిన శివప్రియ ట్రాన్స్‌పోర్టు అధినేత ఎ.రామశేఖర్‌రెడ్డి, విజయలక్ష్మీ దంపతుల కుమార్తె అయిన శివప్రియారెడ్డి రాజంపేట అన్నమాచార్య కళాశాలలో 2016లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఏడాది పాటు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసి అనంతరం గ్రూప్-1 పరీక్షలకు సన్నద్ధమయ్యారు. బద్వేల్ పట్టణానికి చెందిన మణికాంత్‌రెడ్డితో శివప్రియకు 2021లో వివాహమైంది. తాజాగా డీఎస్పీ పోస్టుకు ఎంపిక కావడంతో స్వగ్రామమైన పెద్దనపాడు వాసులతో పాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి వచ్చిన శివప్రియరెడ్డి దంపతులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించడంతో పాటు బొకేలు అందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బాలయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించి ప్రజల మన్ననలు పొందడం ద్వారా గ్రామానికి, మండలానికి ఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు. డీఎస్పీ శివప్రియరెడ్డి మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరిస్తూ సమాజ హితం కోసం శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్తార్‌తో పాటు గ్రామానికి చెందిన నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారానికి ఒక గ్రామం డిసీసీ బ్యాంకు వినూత్న కార్యక్రమం: ఏజిఎం

విశాలాంధ్ర-సిద్దవటం : వారానికి ఒక గ్రామం డిసీసీ బ్యాంకు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏజిఎం నారాయణ రాజు, మేనేజర్ కవిత, నోడల్ అధికారిణి సుచిత్రలు తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా బ్రాంచి సిబ్బంది మరియు ప్రధాన కార్యాలయ అధికారులు శుక్రవారం మండలంలోని వెలుగుపల్లె గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు, మరియు ఎస్.హెచ్.జి గ్రూపులకు మరియు రైతు మిత్ర గ్రూపులను ప్రతి ఇంటికి వెళ్ళి వారి లోను సమాచారము తెలుసుకొని మరియు మన బ్యాంకు ప్రత్యేకతలను ముఖ్యంగా రైతు భాగస్వామ్య బ్యాంకుగా వివరించడం జరిగిందన్నారు. అలాగే ఇతర బ్యాంకుల వడ్డీరేట్లు, ఫీజు వసూళ్ళ గురించి తెలిపామన్నారు. కడప డి.సి.సి బ్యాంకు జిల్లా అభివృద్ధి కోసం పాటు పడుతుందన్నారు. ఇతర బ్యాంకులు ఇక్కడ వచ్చిన డిపాజిట్లను వెరొక జిల్లా అభివృద్ధి వినియోగిస్తారన్నారు. అంతేకాకుండా లోను తీసుకున్న ప్రతి ఒక్కరు సక్రమంగా ఋణాలు చెల్లిస్తే వారికి ప్రభుత్వ నుండి వచ్చే సబ్సిడీలు తీసుకునవచ్చునని వారు వివరించారు.

ఆగష్టు 30న ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కడప రూరల్ : ముస్లిం మైనారిటీలు పాలకుల నిర్లక్ష్యం మూలంగా వెనకబడి పోతున్నారని వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సిపిఐ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర సందర్భంగా ఆగస్టు 30న కడపలో ముస్లిం మైనారిటీలతో ఆత్మీయ సమావేశం ఫంక్షన్ హాల్లో జయప్రదం చేయాలని ధర్మ పరిచయ కమిటీ నాయకులు సయ్యద్ అహ్మద్ బాషా, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కేసి.బాదుల్లా, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గౌస్,నగర అధ్యక్షుడు ఎస్.షాజహాన్ లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఆత్మీయ సమావేశం సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింలపై వివక్షత చూపుతున్నదని సెక్యులర్ వ్యవస్థకు తూట్లు పొడుస్తూ తినే తిండి పైన, కట్టుకునే బట్ట పైన ఆంక్షలు విధిస్తూ కామన్ సీవిల్ కోడ్ తీసుకొచ్చి భయభ్రాంతులకు గురి చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నది అన్నారు. ముస్లింలు భారతీయులు కాదనే వాదనను తీసుకొచ్చి అంతర్యుద్ధం పేరుతో అశాంతి సృష్టిస్తూ నూతన విద్యా విధానం పేరుతో కాషాయకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. మోడీ స్వదేశీ విధానం పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని పెట్టుబడిదారులు ఆదానే అంబానీ దారా దత్తం చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీల పట్ల జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేవలం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను 98 శాతం వాగ్దానాలు పూర్తిచేశామని ఇది కేవలం పదవులు ఇచ్చిన నలుగురు ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, ఒక ఉప ముఖ్యమంత్రికి మాత్రమే వర్తించవచ్చుని వీరికి 98% అభివృద్ధి జరిగిందనీ, మైనారిటీలకు 2శాతం శాతం మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. ప్రశ్నించే గొంతులను వేధింపులకు గురి చేస్తూ, జైళ్ళకు పంపుతూ, దాడులు చేస్తూ హత్యాచారాలను అరికట్టడంలో విఫలమైందే అనడానికి నిదర్శనమే మణిపూర్లో జరిగిన జరుగుతున్న పైశాచిక కృత్యాలు సజీవ సాక్షాలు అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,కార్యదర్శి వర్గసభ్యులు ఓబులేసు, ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, మాజీ ఎమ్మెల్యే గఫూర్‌లు తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ నాయకులు హుస్సేన్, ఖాదరవల్లి,అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించండి : సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని సీపీఐ డిమాండ్ చేసింది. వేములలో శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం' సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి ది దేశాన్ని కాపాడండి పేరుతో జరుగుతున్న సిపిఐ 26 జిల్లాల బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పాలన విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ కేంద్రంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు గాలికి వదిలేసి అధికారమే పరమావధిగా ప్రభుత్వాలను నడుపుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలను ఎండగట్టడానికి తద్వారా ప్రజలను చైతన్యం చేయడానికి సిపిఐ ఈ యాత్ర చేపట్టిందని తెలిపారు ఆగస్టు 17వ తేదీ విశాఖపట్నంలో ప్రారంభమైన ఈ యాత్ర కడప జిల్లాకు 30వ తేదీ బద్వేల్ నియోజకవర్గంలో ప్రారంభమై కడప కమలాపురం ప్రొద్దుటూరు జమ్మలమడుగు నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగుతుందని యాత్ర సందర్భంగా ప్రాజెక్టుల పరిశీలన సదస్సులు బహిరంగ సభలు జరుగుతాయన్నారు. జిల్లాలో రెండు రోజులపాటు ఈ యాత్ర సాగుతుందని యాత్రలో సిపిఐ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు జిల్లాలో యాత్ర జరిగే సందర్భంలో రాష్ట్ర విభజన అంశాల్లో ఒకటైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న అడ్డ సాకులను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఉక్కు పరిశ్రమ సాధించేవరకు దశలవారి పోరాటాన్ని నిర్మిస్తామని, అదేవిధంగా జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వాటిని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్‌తో బస్సు యాత్ర సాగుతుందన్నారు. దేశాన్ని మతోన్మాదం వైపు అడుగులేపిస్తున్న మోడీని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తాకట్టు పెడుతున్న జగన్ సర్కారును గద్దె దింపడానికి ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి భాష, తొండూరు మండల కార్యదర్శి మురళి, వేముల మండల కార్యదర్శి భాష, సిపిఐ నాయకులు పాల్గొన్నారు

పూర్తికావచ్చిన వంతెన నిర్మాణం పనులు

సుందరయ్య నగర్ వాసుల రస్తా కల సాకారం -రూ.33లక్షలతో బ్రిడ్జి నిర్మాణం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీ రస్తాకు సంబంధించి మైలవరం దక్షిణ కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులు పూర్తి కావచ్చాయి. ఈ పనుల కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.33లక్షలు వెచ్చిస్తున్నారు. సుందరయ్యనగర్ కాలనీ వాసుల చిరకాల వాంఛ అయిన రస్తా సమస్యకు శాశ్విత పరిష్కారంగా ఈ వంతెన నిర్మాణం పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి చొరవ చూపారు. ప్రస్తుతం 95శాతం మేర పనులు పూర్తి అయ్యాయి. మరో పది రోజుల్లో పనులు పూర్తి అయ్యే అవకాశం ఉంది. రస్తా సమస్యకు పరిష్కారం లభించనుండడంతో సుందరయ్య నగర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కొనసాగుతున్న పనులను మున్సిపల్ ఏఈ సురేష్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి దగ్గరుండి వంతెన పనుల వేగవంతానికి కృషి చేస్తుండడం గమనార్హం.

రోడ్డుపైనే డ్రైనేజి వాటర్

పట్టించుకోని అధికారులు-ఇబ్బందుల్లో ప్రజలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న రోడ్డుపైన డ్రైనేజి అంతా రోడ్డుపైకి రావడంతో గ్రామస్తులు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురౌతున్నారు. డ్రైనేజి వాటర్ అంతా రోడ్లపైకి రావడంతో దుర్వాసన జిమ్ముతూ చిన్నారులు, వృద్ధాప్యంలో ఉన్నవారు రోడ్లపైకి రావాలన్న తీవ్ర అవస్థలు పడుతున్నారు. వాహణదారులకు కూడ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ డ్రైనేజ్ వాటర్‌తో విశపురుగులు నీటిలో ఉండే కప్పల కొరకు విషపురుగులు రోడ్లపై ఉండటంతో గ్రామస్థులు భయాందోళనకు గురౌతున్నారు. చోద్య చూస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు మురికి నీళ్ల వల్ల దోమలు అధికంగా ఉండటంతో విశజ్వరాలు సోకే అవకాశం ఉంది. కాంపౌండ్ వాల్ పక్కనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉన్నా మురికినీరు తొలగించే విషయంలో అధికారులు నిర్లక్ష్యమే అని ప్రజలు ఆరోపిస్తున్నారు.

చంద్రబాబు నాయుడు జాతి సంపద

రాజంపేట నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు, ఒంటిమిట్ట మండల మాజీ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి సంపద సృష్టించే గొప్ప నాయకుడు అని తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే మనమంతా చంద్రబాబు నాయుడుకి ఓట్లు వేసి గెలిపించాలని రాజంపేట నియోజకవర్గం బీసీ సెల్ నాయకుడు ఒంటిమిట్ట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య అన్నారు. శుక్రవారం విశాలాంధ్రతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం మనమంతా సిద్ధం కావాలని చంద్రబాబు నాయుడుని మరలా ముఖ్యమంత్రి చేసుకొని..అమరావతి నిర్మాణం పూర్తి చేసుకోవాలి.. ప్రాజెక్టులు పూర్తి చేసుకుని చివరి ప్రాంతాలకు నీరు ఇవ్వాలన్నారు.మన పార్టీ పేదవాడి పార్టీ, మన గుర్తు సైకిల్ పేదవాడి వాహనం, కార్మికుడి చక్రం, రైతు నాగలి, పేదవాడి ఇళ్ళు, పసుపు శుభసూచకం ఇవన్నీ 40 సంవత్సరాల క్రితం అలోచించి ఆ మహానుభావుడు పార్టీ పెట్టారు. మహానుభావుడు ఎన్టీఆర్ పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు చేసి బిసిలకు రాజ్యాధికారం దక్కాలని కృషి చేశారు. ఎందుకంటే 2019 కి ముందు మనం ఏమారాము.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చేశాం. పనిచేసిన ధీమాతో మరలా అధికారంలోకి వస్తాం అనుకున్నాం, పరిగెత్తాం, ప్రజలకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్ళాం. మనం పరిగెడుతుంటే వారు ఆరు నెలల ముందే గ్రామాల్లోకి చేరి అబద్ధాలను, అసత్యాలను గడప దాటించారన్నారు. నిజం తెలిసే లోపే అబద్దాలు, అసత్యాలు ప్రచారం చేశారు. గ్రామాల్లో, పల్లెల్లో విద్వేషపూరితమైన వాతావరణం సృష్టించారని ఒక్క చాన్స్ అనే నినాదంతో విజయం సాధించవచ్చు కానీ ఈరోజు పరిపాలన చేతకాక, పరిపాలన వైఫల్యంతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారన్నారు. తన అసమర్థతతో రాష్ట్రాన్ని దోచుకోవచ్చు, వేల కోట్ల రూపాయలు సంపాదించవచ్చు కానీ, రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. చంద్రబాబు నాయుడుని ఒక రాజకీయ నాయకుడిగా కాదు ఒక జాతి సంపదగా చూడండి. విజన్ 2020 అన్నప్పుడు ఎన్ని తిట్టారు ఆయనను, ఎన్నో మాటలు పడ్డారు, అవహేళన చేస్తూ మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు ఈ కొండలు, గుట్టలు ఏంటి ఆ బిల్డింగ్ ఏంటి అన్నారు. ఆనాటి ఐటి రివల్యూషన్ నేడు ప్రపంచ దేశాల్లో ఎంతోమంది రైతు బిడ్డలకు అవకాశాలు కల్పించిందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం చేతిలో మోసపోయిన వర్గాలు చాలా ఉన్నాయి, సమయం కోసం ఎదురు చూస్తున్నారు. నేడు జగన్ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు బయటకు వస్తే సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

ఏపీ సోర్స్ కంపెనీకి 31 మంది విద్యార్థులు ఎంపిక

విద్యార్థులను అభినందించిన వైవియు వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వ విద్యాలయంలో ప్లేస్మెంట్స్ సెల్ ఆధ్వర్యంలో యూఎస్ఏ ఆధారిత ఎపి సోర్స్ మెడికల్ కోడింగ్ కంపెనీ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించింది. 120 మంది విద్యార్థులు హాజరుకాగా రిజిస్ట్రేషన్, అసెస్మెంట్ టాస్క్, టెక్నికల్ రౌండ్, హెచ్ ఆర్ రౌండ్ లో విజేతలుగా 31 మంది నిలిచారు. ఎపి సోర్స్ ప్రతినిధి రియాజ్ అహ్మద్, సాంకేతిక బృందం విద్యార్థులను ఎంపిక చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్యవైపు వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథ్ రెడ్డి సంస్థ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఉద్యోగాల ఎంపిక కోసం వైవియుకు తరచుగా రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్వీ రెడ్డి, సభ్యులు డాక్టర్ అమృత ప్రసాద్ రెడ్డి, డాక్టర్ సి.మాధవరెడ్డి, జంతు శాస్త్ర శాఖ అధ్యాపకులు పాల్గొన్నారు.

డిసిసిబి బ్యాంక్ రుణాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పాలి పరిధిలో గల జంగంపల్లి గ్రామంలో కమలాపురం డిసిసిబి బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రైతులకు బ్యాంక్ రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు బ్రాంచ్ మేనేజర్ ఎన్. సుధీర్ రెడ్డిలు హాజరయ్యారు వారు మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా ప్రారంభించేందుకు రూ 500 రూపాయలతో ప్రారంభిస్తారని రైతులకు అవసరమైనంత రుణాలపై దీర్ఘ కాలాలకు అప్పులు ల్యాండ్ డాక్యుమెంట్ రైతుకు సంబంధిత వాహనాలు, గొర్రెలు, గేదెలు తదితర వాటికి రుణాలు అందిస్తారని తెలిపారు. బ్యాంకులో వడ్డీ కూడా తక్కువ శాతం అని వెళతారు బ్యాంక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీరశేఖర్ పెద్ద చెప్పాలి సీఈవోఏ. ఓబుల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ ఫలితాల్లో 96.92 శాతం ఉత్తీర్ణత

ఫలితాలు విడుదల చేసిన వైవియు విసి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధి లోని బీఈడీ కళా శాలల నాలుగో సెమిస్టర్ ఫలితా లను ఉపకులపతి ఆచా ర్య చింతా సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ ఏడాది జులై జరిగిన బీఈడీ పరీక్షలకు 2,367 మంది హాజరు కాగా 2,294 మంది ఉత్తీర్ణత సాధిం చారని తెలిపారు. 96.92 శాతం ఫలితాలు వచ్చాయ న్నారు. త్వరిత గతిన మూల్యాంకన ప్రక్రియ పూర్తి చేసి ఫలితాలు విడుదలకు కృషి చేసిన పరీక్షల విభాగాన్ని ఉపకులపతి ప్రశంసించారు. ఈ కార్యక్ర మంలో సహాయ పరీక్షల నిర్వహణ అధికారి డా.సుమిత్ర పాల్గొన్నారు.

అన్ని వసతులతో శ్రీ నారాయణి హాస్పిటల్

మేయర్ సురేష్ బాబు, టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని నాగరాజు పేట నందు శ్రీ నారాయణి హాస్పిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని కడప నగరం మేయర్ సురేష్ బాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్రవారం శ్రీ నారాయణి కేర్ హాస్పిటల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా ఈ హాస్పిటల్ ఏర్పాటు చేశారని తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి వైద్యాన్ని అందించేందుకు ఎంతో ఇష్టపడి కడుపులో ఈ హాస్పిటల్ నో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని ముందుకు వచ్చిన డాక్టర్ డాక్టర్ భార్గవ్ రామ్ ను అభినందించారు. అనంతరం పోసినపల్లి డాక్టర్ చరిష్మా మాట్లాడుతూ స్త్రీలకు సంతానం లేని వారి కొరకు ప్రత్యేక చికిత్స తమ వద్ద ఉందన్నారు.సులభ కానుపులకు వైద్యం చేయుట తమ ప్రత్యేకత అన్నారు. స్త్రీలకు వచ్చు గర్భసంచి వ్యాధులకు కాన్పుల సమయంలో నొప్పులు రాకున్నచో నొప్పులు తెప్పించి కాన్పు చేయబడినన్నారు. బటన్ హెూల్ ఆపరేషన్ అన్ని రకాల ఆపరేషన్లు చేయబడును. అనంతరం డాక్టర్ భార్గవ్ రామ్ మాట్లాడుతూ ఎంబిబిఎస్ ఉస్మానియాలో చేసి డిఎన్బి ఢిల్లీలో చేశానని డెర్మటాలజీ సంబంధించిన వ్యాధులకు నా వంతు నాణ్యమైన వైద్య సేవలు ఫోటో థెరపీ లేజర్ ట్రీట్మెంట్ ఇవ్వబడును అన్నారు. కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు రాజకీయ నాయకులతో పాటు నగర ప్రముఖులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్‌ను అంగీకరించే ప్రసక్తేలేదు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేయాలే తప్ప, ఎటువంటి జిపియస్ ను అంగీకరించేదిలేదని ఎస్టీయు రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన పోరుమామిళ్ల రీజియన్ పరిధిలోని ఎస్టీయు కార్యకర్తల సమావేశంలో రఘునాథరెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వెంటనే సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పి, ఇపుడు మాత్రం ప్రత్యామ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామని చెప్పడం లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమేనన్నారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా ఆ ఉపాధ్యా యులకు మాత్రం జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు బాలరాజు, చంద్రశేఖర్, రామచంద్రా౦డ్డి, రామక్రిష్ణారెడ్డి, జిల్లా నాయకులు కుళ్లాయప్ప, శివారెడ్డి, నారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి మరియు కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల, బి.మఠం మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్య నారాయణ, సుబ్రమణ్యం, జయరామిరెడ్డి, క్రిష్ణారెడ్డి, సిద్ధారెడ్డి, వెంకట రెడ్డి, శ్రీనివాసులు, ఆనంద్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

10లీటర్ల సారా స్వాధీనం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల సమీపంలో మోహన్ అను సారా విక్రేత నుంచి సుమారు 10 నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బంది అక్కడికి వెళ్లారన్నారు. అక్కడ గుట్ట ప్రాంత నుంచి మోహన్ క్యాన్‌తో వస్తుండగా గమనించారన్నారు. అందులో సారా ఉండటంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా సారా విక్రయిస్తున్నట్లు అంగీకరించారన్నారు. అనంతరం కేసు నమోదు చేసుకుని అరెస్టు చేశామన్నారు.నాటు సారా గురించి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అటువంటి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజా సేవకుడిగా జీవితం కొనసాగాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ ఎంతోమంది భవిష్యత్తుకు బాట చూపిన విద్యాసంస్థల అధినేత కడప జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి మరియు ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకులు వికాస్ హరికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి 47వ డివిజన్ ఇంచార్జ్ కొనిరెడ్డి జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగంలోనే కాకుండా విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతోమందిని భావి భారత పౌరులుగా తీర్చిన ఘనత వికాస్ హరిది అని కొనియాడారు. ఇటువంటి వ్యక్తి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెల దస్తగిరి 22వ డివిజన్ టీడీపీ ఇంచార్జి పుట్టుబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్టీయులో చేరిన ఉపాధ్యాయ సంఘ నేతలు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు నిబద్ధతతో పనిచేసే సంఘం ఎస్టీయు అని ఆ సంఘ రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్ల మరియు బద్వేలు ప్రాంతంలోని ఇతర ఉపాధ్యాయ సంఘాలకు చెందిన ముఖ్యనేతలు ఎం.శేఖర్ బాబు, ఎం.రామసుబ్బయ్య, బి.ఎన్.వి.ప్రసాద్, కె.సత్యనారాయణ, వై.నాగిరెడ్డి ఎస్టీయులో చేరుతున్న సందర్భంగా శుక్రవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఎన్నో సంఘాలకు మాతృసంఘంగా పేరొంది అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి, ముందుండి నడిపిన ఘనత ఎస్టీయు సొంతమన్నారు. ఎస్టీయులో చేరిన శేఖర్ బాబు, రామసుబ్బయ్య, ప్రసాద్, సత్యనారాయణ, నాగిరెడ్డిలు మాట్లాడుతూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలోనే కాక, సామాజిక సేవా కార్యక్రమాలలో సైతం విశేష కృషి చేస్తున్న ఎస్టీయులో చేరడం సంతోషకరంగా ఉందన్నారు.

సేవకు మారు పేరు మదర్ థెరిసా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో తయారు చేసిన మదర్ థెరిస్సా పోస్టర్లను జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్లు జి.లక్ష్మి రెడ్డి విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మదర్ థెరిస్సా 114వ జయంతి రోజున పోస్టర్లను విడుదల చేయడం విశేషం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా మదర్ థెరిస్సా సేవలు అందించిన సేవా మూర్తి మదర్ థెరిస్సా అని భారత దేశంలో ఎంతో ఉన్నతమైన భారతరత్న బిరుదు ఆమె అందుకోవడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జి.మోహన్ రెడ్డి, అబ్దుల్ రాయల్ కరీముల్లా, కిషోర్, రాజ్ కుమార్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - వల్లూరు : గ్రామీణ పేద ప్రజలకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ కె.నవీన్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వల్లూరు ఉన్నత పాఠశాల నందు కడప నగరానికి చెందిన కే ఎస్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ డి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వల్లూరు మండల ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, థైరాడ్, విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కిడ్నీ సమస్యలు, పక్షవాతము, కామెర్లు మొదలగు వ్యాధులను ఉచితంగా చూస్తామన్నారు. గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సంతాన సాఫల్య కొరకు ప్రత్యేక చికిత్స, గర్భకోశ సమస్యలు, ఉచితంగా చూస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాధుల టెస్టుల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రైల్వేగేటు సమీపంలోని కరుణ నిరాశ్రయుల ఆశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని వలసపల్లె గ్రామానికి చెందిన దివంగత గంగిరెడ్డి ఓబులమ్మ మూడవ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం కుమారులు సదాశివారెడ్డి, సుధాకర్‌రెడ్డి నిరాశ్రయులకు అన్నదానం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరు తమకు తోచిన రీతిలో అభాగ్యుల పట్ల కరుణ చూపాల్సిన అవసరం ఉందని ఆశ్రమ నిర్వాహకురాలు ఎలిజబెత్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. భగవంతుని సన్నిధిలో ఓబులమ్మ ఆత్మకు శాంతి లభించాలని ఆశ్రమంలోని నిరాశ్రయులు ప్రార్థించారు. రుచికరమైన భోజనం అందజేసినందుకు దివంగత ఓబులమ్మ కుటుంబ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు దృష్టికి గిరిజనుల సమస్యలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె ప్రాంతంలో గత నాలుగేళ్లుగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్య లను కడప పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ మాజీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసు కెళ్లారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు కలిసి గత నాలుగున్నర సంవత్సరాలో రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి పూర్తిగా మరుగున పడిన విషయాలను ఆయన చంద్రబాబుకు వివరించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూమి కొలగోలు పథకాన్ని రద్దు చేసిందన్నారు. వైకాపా ప్రభుత్వం నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రభుత్వ భూములను సేకరించి అమలు చేయలేదని తెలియ పరిచారు. 2024 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను సేకరించి గిరిజనులకు అమలు చేస్తామనిచంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చినట్లు రవికుమార్ తెలిపారు.

రమణకు బిటెక్ రవి పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం నల్ల చెరువుపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రమణను శుక్రవారం పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి పరామర్శించారు గత కొంత కాలంగా రమణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన రమణను పరామర్శిస్తూ తాను అండదండగా ఉంటానని హామీ నిచ్చారు. అనంతరం పార్టీ భవిష్యత్ కార్యకలాపాలపై ఆయన ఆ పార్టీ శ్రేణులతో చర్చించారు. టీడీపీ విజయానికి అడుగులు వేయాలని కోరారు. ఆయన వెంట పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడం వైసిపి ప్రభుత్వానికే సాధ్యం:ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందించడం వైసిపి ప్రభుత్వానికే సాధ్యం అని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పుల్లంపేట మండలంలోని రెడ్డిపల్లిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీను వర్గాల ప్రజలకు సంతృప్తి స్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నా మన్నారు. ప్రభుత్వ ఫలాలు అందరి ఇళ్ళకు చేరాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఎంపి, ఎమ్మెల్యే నుంచి వాలంటీర్ వరకు ఈ కార్యక్ర మంలో భాగస్వాములు అయ్యే విధంగా చర్యలు చేపట్టామన్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని కొని యాడారు. జగనన్న రుణం తీర్చుకోవాలని కోరారు. పేదరికాన్ని నిర్మూలిం చాలని మాటల్లో చెప్పడం వేరు, దాన్ని చేతల్లో చేసి చూపడం వేరన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కూడ నవరత్నాలతో పాటు ఇతర పథకాలను అమలు చేయడం ద్వారా పేదరిక నిర్మూలనకు నడుం బిగించా మ న్నారు. ఎన్నో ఆటంకాలు, సవాళ్లు అడుగడుగునా ఎదురౌతున్నా మొక్కవోని దీక్షతో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో అప్రతి హతంగా కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నా యన్నా రు. ఈ నేపథ్యంలోనే అసాధ్యాన్ని కూడ సుసాధ్యం చేస్తుండడంతో పేదరికం తగ్గుముఖం పట్టడం మొదలైందన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిడిఓ, తాహశీల్దారు, ఎంపిటిసి బండారు మల్లికార్జున, లింగం లక్ష్మీకర్, కంపరాజు నాగేంద్రరాజు, గిరిజన సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య, సర్పంచులు, ఎంపిటిసి లు, గ్రామసచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా రెడ్డి శేఖర్ ప్రధాన కార్యదర్శిగా అంజి

విశాలాంధ్ర-రాయచోటి/సుండుపల్లె : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అన్నమయ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రాయచోటిలోని సిపిఐ కార్యాలయంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నిక కాబడ్డ.. గిరిజన సమాఖ్య జిల్లా కమిటీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు రాజులేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

కమిటీ సభ్యుల వివరాలు

కోశాధికారిగా గుండా శివలక్ష్మి, ఉపాధ్యక్షులుగా రవి నాయక్ రూప రాజారాం నాయక్ పోలూరు రమేష్, రెడ్డయ్య పోలా వెంకటయ్య, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిలుగా మల్లికార్జున నాయక్, బొకే కృష్ణవేణి, పూజారి రామచంద్రయ్య, దేవరాణి, వెంకటసుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

సరస్వతి పల్లి గ్రామంలో మహాశక్తి కార్యక్రమం

విశాలాంధ్ర- రామాపురం : రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని సరస్వతి పల్లి గ్రామంలో హరిజనవాడ నాయునివారిపల్లి. ఉడుము వారిపల్లి. గ్రామాలలో శుక్రవారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి నాయకులు రామకృష్ణ గౌడ్,చెన్నూరు బాబు,నాగభూషణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా మహిళల కోసం ప్రత్యేక పథకాలను చంద్రన్న ప్రకటించారని మహాశక్తి యాత్రలో ఇంటింటి వెళ్లి మహిళలు ఈ పథకాలపై ప్రజలకు మహిళలకు వివరించారు. మహాశక్తిలో భాగంగా టిడిపి మేనిఫెస్టో విడుదల చేసిన పథకాలు పైన స్త్రీలకు ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ 15 వేల రూపాయలు. తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15 వేల రూపాయలు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు. ఉచిత బస్సు ప్రయాణం. పథకం కింద మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం. ఆంధ్ర ప్రదేశ్ లోనే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు. ప్రతినిరుద్యోగికి యువగలం నీది ఎవరికి కింద నేలకు రూ 3000 రూపాయలు. అన్నదాత పథకం కింద రైతులకు ప్రతి ఏడాది రూ 20.000. అందిస్తామని. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద మంచినీటి కుళాయిలు. ఐదేళ్ల పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంప న్నులు చేస్తామని. వివరించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి మహిళలు. టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

పిచ్చికుక్క కాటుతో ఆవులకు బర్రెలకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని కసి రెడ్డి గారిపల్లె పంచాయతీ కొత్తపల్లికి చెందిన పాడి రైతులకు సంబంధించిన 10 ఆవులకు గేదెలకు పిచ్చికుక్క కరిచి తీవ్ర గాయాలు అయినట్లు డాక్టర్ పశువైద్యాధికారి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పశువుల వద్దకు ఆయన వెళ్లి పరీక్షలు చేసి పిచ్చి కుక్కకు సంబంధించి పశువులకు టీకాలు టీకాలు టీటీ ఇంజక్షన్లు వేశామన్నారు. పిచ్చికుక్క కరిసిన పశువులకు సంబంధించిన ఇంజక్షన్లు తేదీలు 3 7 .14 .30. రోజుల్లో ఏ ఆర్ వి టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. వీటికి దాణా మరియు మేపును ఆరోగ్యమైన పశువులతో కలిపి పంపరాదన్నారు. వీటిని రాత్రి వేళలో ప్రత్యేకంగా ఉంచాలన్నారు. జూనోటిక్ వ్యాధి కనుక మనుషులు తగిన జాగ్రత్తలు పశువుల గురించి తీసుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏ గణేష్ రైతులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం లోని పెనగలూరు మండల పరిధిలోని భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి కేశం ప్రసాద్ డిమాండ్ చేశారు.శుక్రవారం పెనగలూరు మండలంలో తాహశీల్దారు కార్యాలయం వద్ద పెనగలూరు సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని 48/ఎ, 48/బి సర్వే నెంబర్లలో 30 ఎకరాలు భూమి ఉందన్నారు.అ భూమిలో కొంత మందికి ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు.మిగిలిన 10 ఎకరాలలో రాజకీయ నాయకులు మామూళ్లతో రెవిన్యూ అధికారులను లోబరుచుకుని భూ కబ్జాదారులు భూములను ఆక్రమించుకుని రాత్రికి రాత్రే ఇండ్లు నిర్మిస్తున్నారన్నారు.ఇటువంటి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రానున్న రోజుల్లో పేదల అనుభవంలో భూమి ఉండే పరిస్థితి కనిపించడం లేదన్నారు.అవినీతి, అక్రమాలను వదిలే ప్రసక్తే లేదు అడ్డుకుంటామన్నారు.కబ్జాదారులు ఆక్రమంగా ఆక్రమించుకున్న భూములను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అనేక మార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయని పక్షంలో 4 సెప్టెంబర్ 2023 సోమవారం ఉదయం తాహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.పెనగలూరు మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, చిట్వేల్ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, ఎఐటియుసి పెనగలూరు మండల కార్యదర్శి ఇ.సుబ్బరాయుడు,ఇ భాస్కర్ తదితరులు పాల్గొని రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ కుమార స్వామికి వినతిపత్రం సమర్పించారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి దోహదపడతాయని నందలూరు మాజీ జడ్పిటిసి శివరామరాజు తెలిపారు. రాజంపేట జనసేన నియోజకవర్గం శ్రీ నివాసరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న సుండుపల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం అయిన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ ఆడుకోవాలని క్రీడాకారులను కోరారు. ఈ టోర్నమెంట్లో గెలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతి 25వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15వేల రూపాయలు, మెన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సింగంశెట్టి నరేంద్ర, చింతల రామకృష్ణ, రఘురామరాజు, మహిళ నాయకురాలు రెడ్డి రాణి, వంటేరు రాజా, రామ శ్రీనివాస్, సలీం, జగిల్ ఓబులేసు, మున్నా తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు చెన్నంశెట్టి వెంకటరమణ, దళిత నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో విద్యుత్ శాఖ డిఇఇ సర్కిల్ పరిధిలో జరుగుతున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఎస్ఇ ఎస్.రమణ, రాజంపేట ఇఇ చంద్రశేఖర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. విద్యుత్ లైన్ పనులు చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరం అన్నారు. విద్యుత్ అక్రమ వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరా లో పై అధికారుల ఆదేశాలను తప్పక అమలు చేయాలని సూచించారు. స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు పట్ల ఎస్ఇ, ఇఇ లు సంతృప్తి వ్యక్తం చేశారు.కాల్ సెంటర్ ఎడి సుబ్రమణ్యం, డిఇఇ భాస్కర్ రావు, ఎఇఇ యోగానంద్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాలు ఊరేగింపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని కోడూరు అరుంధతివాడ లో శుక్రవారం గ్రామ పెద్దల అధ్వర్యంలో విగ్రహాల ఊరేగింపు వైభవంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ మాతమ్మతల్లి, పోతురాజు, త్రిశూలం, సింహవాహినం బలిపీఠం, పాదాలు మరియు చండీ, చాముండి ద్వారపాలకులు, శిఖర కుంభ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

నేల తల్లికి వందనం-వీరులకు అభివందనం

విశాలాంధ్ర-పీలేరు: నేల తల్లికి వందనం-వీరులకు అభివందనీయమని ఎన్.వై.కె ప్రతినిధి ఫైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్ జాన్ పేర్కొన్నారు. ఆజాదీక అమృత మహోత్సవములోభాగంగా నా భూమి,నా దేశం, నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం,కార్యక్రమం ద్వారా మట్టినివివిధ గ్రామాలనుండి సేకరించడం జరిగింది. దేశ రాజధాని ఢిల్లీ కి మట్టి పంపడానికి మట్టి కళశాన్ని ఎన్.వై.కె ప్రతినిధి ఫైన్ సొసైటీ అధ్యక్షులు బాబ్ జాన్ కు అందజేసినట్లు ఎంపీడీఓ మురళి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎంపీడీఓ మురళీ మోహన్ రెడ్డి, ఫైన్ సొసైటీ అధ్యక్షుడు బాబ్ జాన్,, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, అయ్యప్ప, సూపరింటెండెంట్ సతీష్, ఎంపీడీఓ సిబ్బంది వినోద్, శ్రీనివాసులు,, ఫైన్ సొసైటీ గౌరవ సలహాదారులు ఉద్యా మయూర్ నాథ్ శర్మ, సభ్యులు మంజుల, చిరంజీవి, మల్లి, రెడ్డి రామాచారి, మహేష్, బోదేషా పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఓటర్ల జాబితా సవరణపై జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తో కలిసి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పన ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేరికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నెల రోజులపాటు బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఇంటింటి సర్వే 97శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఫామ్-7, ఫామ్ 8 లను జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల సహకారం కూడా అందించాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడం వల్ల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని ఇందుకు సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా 18 నుండి 19 సంవత్సరాల లోపు యువ ఓటర్ల నమోదుకు రాజకీయ ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరూ ఓటరు జాబితాలో తమ ఓటు ఉందో లేదో ఒకసారి చూసుకుని ఓటు లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. జనవరి-1, 2024కి, 18 ఏళ్లు వచ్చేవారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఓటర్ల జాబితా రూప కల్పనకు సంబంధించి సంబంధిత అధికారులు బిఎల్ఓ లు బాగా పనిచేస్తున్నారన్నారు. ఎన్నికల వరకు అధికారులందరూ ఇలాగే పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓ లు రాయచోటి, రాజంపేట మదనపల్లి రంగస్వామి,రామకృష్ణ రెడ్డి,మురళి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి: డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర-రామాపురం: మెనూపకారంగా విద్యార్థులకు సక్రమమైన భోజనాన్ని అందించాలని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట లో ఉన్న సాంఘిక సంక్షేమ స బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలను పరిశీర్భంగా ఉండాలనిఅన్నారు. మెనూ ప్రకారంగా భోజనాలు అందించాలన్నారు. హాస్టల్ కు సంబంధించిన రిజిస్టర్లను. విద్యార్థులు హాజరు పట్టికలను పరిశీలించారు. స్టోర్ రూమును పరిశీలించారు. అనంతరం వంటగదిలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు సక్రమంగా చదువుతున్నారా లేదని ఆయన విద్యార్థుల ద్వారా చదివించారు. బాలికలు ఇళ్లకు వెళ్లకుండా హాస్టల్లోనే ఉండాలన్నారు. 10వ తరగతి విద్యార్థులు రాత్రిపూట స్టడీ అవర్స్ చేయాలన్నారు. రాబోవు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆయన బాలికలకు సూచించారు. విద్యార్థులను కొట్టకుండా వారిని మంచిగా చూసుకొని విద్యాభ్యాసాన్ని రాత్రి పూట కూడా వాళ్లకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని వార్డెన్‌కు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తం ఈ పాఠశాలలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు 82 మంది బాలికలు ఉన్నారని ఆయన దృష్టికి అమే తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ అనుపమ, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్ట్‌లో తప్పులు లేకుండా చూడాలి: ఆర్డీవో



విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి ఓటర్ లిస్టులో తప్పులు లేకుండా చూడాలని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారి ఓట్లు నాలుగు శాతం ఉండేటట్లు సరిచూసుకోవాలని రాజంపేట ఆర్డిఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు వీఆర్వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఓటర్ లిస్ట్ లోని పేర్లను సరిచూసుకోవాలన్నారు.ఓటర్ లిస్టులో పేరు తప్పు ఉన్న సరి చేయవలసిన బాధ్యత మనపై ఉందని సూచించారు. అలాగే చనిపోయిన ఓటర్లను గుర్తించి వారి పేర్లు తొలగించడంతో పాటు ఊరు వదిలిన వారి వివరాలను ఒకటి రెండు సార్లు పరిశీలించి తొలగించాలన్నారు. ఓటర్ లిస్టులో కొందరి పేర్లను తొలగించేందుకు వివిధ పార్టీల వారు దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి జాగ్రత్తగా తనిఖీ చేసిన అనంతరం తొలగించాలని సూచించారు. ఓకే డోర్ నెంబర్ ఉన్న ఓటర్లందరినీ వరుసగా వచ్చేటట్లు చూడాలని వారి ఫోటోలు మార్పులు చేర్పులు ఉంటే సరిచేయాలని సిబ్బందికి సూచించారు. నేడు అన్ని పార్టీల అధికారులతో సమావేశం నిర్వహించి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించాలని తాసిల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి వీఆర్వోలు బిఎల్వోలు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం తగదు

విశాలాంధ్ర - రాయచోటి క్రైమ్ : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, రాయచోటి టిడిపి నాయకులు రామ్ ప్రసాద్ రెడ్డి, ఇతర నాయకులపై వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులకు హైకోర్టులో త్వరగా బెయిలు మంజూరు కావాలని కోరుతూ హిందూ, ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం, బండ్లపెంటలో వెలసిన యూసుఫ్ షా ఖాదిరి దివానే సాహెబ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులపైనే నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద చంద్రబాబు నాయుడు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు రామ్ ప్రసాద్ రెడ్డి, ఇతర టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. రామ్ ప్రసాద్ రెడ్డి అంగళ్ళు ఘటనలో లేకపోయినా కక్ష్య పూరితంగా మనోవేదనకు గురిచేయాలని ఆయనపై రెండో కేసు బనాయించడం దుర్మార్గపు చర్య అని మైనారిటీ నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త మాజీ కోఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, ఖలీల్, మస్తాన్,అసరప్, షరీఫ్, అబ్దుల్ రహీం, పెయింట్ షాప్ సుహేల్, షాహుల్, అసద్, హుస్సేన్, ఎండి అలీ, సలీం, సాబీర్, మసూద్, అబ్దుల్ ,మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మదన, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, మద్దిరాల అనిల్, ఆనంద్ రెడ్డి, ఉమేష్ యాదవ్, నాగార్జున రెడ్డి, సర్వే రవి, నాగార్జున నాయుడు, శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, వెంకటరమణ, సాయి, రామాంజి పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

వి ఆర్ విత్ యు - టీమ్

విశాలాంధ్ర -రాజంపేట: రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని, రక్తదానాన్ని మించిన దానం లేదని వి ఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గంలో కొత్త బోయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వి ఆర్ విత్ యు ఆధ్వర్యంలో సేవియో సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి ఆర్ విత్ యు జిల్లా అధ్యక్షులు వెల్లాల నితీశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానాన్ని మించిన దానం మరొకటి లేదని, మనము ప్రాణాలతో ఉంటూ మరొక ప్రాణాన్ని కాపాడమే మానవతా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌విత్‌యు టీం లీడర్ రేష్మ భాను ,హేమంత్, ప్రియాంక, చరణ్, ముక్తియార్, నవీన్, నాగార్జున, గంగోత్రి పాల్గొన్నారు.

మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ

చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభకు తరలి రండి

విశాలాంధ్ర-పీలేరు:- షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకై మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లో చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ మాదిగ గారు పిలుపునిచ్చారు.చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి ప్రచారంలో భాగంగా పీలేరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ గారు జండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వైకే విశ్వనాథ మాదిగ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయదానికి గ్రామస్థాయి నుంచి ఇంటికి ఒకరు ఇద్దరు చొప్పున స్వచ్ఛందంగా హైదరాబాద్ విశ్వరూపం మహాసభకు తరలివచ్చి ఆ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కేఎస్ రాజు మాదిగ, చిత్తూరు ఉమ్మడి జిల్లాల కన్వీనర్ దుద్దు రామకృష్ణ, అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి రవీంద్ర, పీలేరు నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జిగా నియమితులైన గండికోట వెంకటేష్, తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన యన్ సుధాకర్ బాబు, ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రేమ్ కుమార్, తంబళ్లపల్లి ఎంఎస్పి ఇన్చార్జి దుమ్ము చిన్న , కో కన్వీనర్ తిరుపాల్ , తిరుపతి యూనివర్సిటీ డాక్టర్ రఘునాథ్, తిరుపతి గోపి,పీలేరు నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి దొడ్డి వెంకటా చలపతి, వంగళ్ల శ్రీనివాసులు, ముల్లంగి గురవయ్య, ముస్తూరు విశ్వనాథ, దొడ్డి శ్రీరాములు, ముల్లంగి విజయభాస్కర, వంగల వెంకటరమణ, బేతపూడి వెంకటరమణ ,ఆనంద్ ,ముదివేడు శ్రీనివాసులు, హరినాథ, ప్రసాద్, రెడ్డప్ప, రెడ్డి ఆంజనేయులు ,అమరాల వెంకటరమణ,ముల్లంగి రెడ్డప్ప, గంతా బాలకృష్ణ, గురు ప్రసాద్, గండికోట ఉషేనయ్య,రెడ్డి కుమార్,తిమ్మయ్య, శ్రీకాంత్ ,శ్రీనివాసులు, ఆనంద్, చరణ్ ,అన్నవరం, భాస్కర, ప్రణీత్, రాజేష్, చందు, రమేష్, ఫైర్ రాజ్ ఖాన్, రాజశేఖర్, మత్తయి, నరేష్, రామ్ లక్ష్మణ్, లోహిత్,మంజుల, పార్వతి, సరోజ,నిర్మల, రెడ్డమ్మ, మాధవి, సావిత్రి మల్లీశ్వరి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాలయంలో వరలక్ష్మి పూజలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రతం శ్రీ కైపా సురేంద్ర శర్మ స్వామి గారు మరియు శ్రీ శంకరయ్య స్వామి వార్ల అచార తత్వమున వచ్చిన భక్తులందరికి వర లక్ష్మి పూజ విశిష్టతను వివరించి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ వ్రత పూజలో జిల్లా కలెక్టర్ గారి సతీమణి శ్రీమతి స్నేలత గారు పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికి శ్రీ హరి డిగ్రీ కాలేజ్, శ్రీ వీరభద్ర జూనియర్ కాలేజ్ వారు ప్రసాదాలు అందజేసినారని ఆలయ చైర్మెన్ శ్రీమతి పోలంరెడ్డి విజయ,ఆలయ ఈవో డి.వి.రమణారెడ్డి పాలకమండలి సభ్యులు తెలియజేశారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం దేవాలయంలో శ్రావణమాసంలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణానికి ముందే వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా ఉదయం నుండి మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో మహిళలు ఉదయాన్నే వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. ప్రధాన దేవాలయలైన కంబారాయినికొండ. రామాపురం హరిహరాలయం దేవాలయం. నీలకంఠరావుపేట. హసనపురం.తదితర గ్రామాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం పూజలు మహిళలు ప్రజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నీలకంఠరావుపేట దర్గా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీసీలే నా రాజకీయ బలగం

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: తమ బలం మరియు బలగం బి.సి లేనని రాజంపేట పార్లమెంటరీ నియోజ కవర్గ బిజెపి నాయకుడు సాయిలోకేష్ కుమార్ అన్నారు. రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని బీసీలు అన్ని సామాజికాంశాలలోనూ అత్యంత వెనుక బడిఉన్నారని ఆయనన్నారు. సుదీర్ఘకాలంపాటు ఎంపీగా ఈ ప్రాంతానికి సేవలం దించిన సాయిప్రతాప్ రాజకీయ వారసుడిగా ఆయన స్ఫూర్తితో ఆయన ఆశయా లను కొనసాగిస్తానని అన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బిసి కులాల ఐక్యవేదిక కన్వీనర్ కె.జీవానందం రజకసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.రమేష్, వి.శ్రీనివాసులుతో రాయచోటి నియోజ కవర్గ బీసీ కులాల సమీకరణలపై చర్చించారు. త్వరలో రాయచోటిలో బి.సి గర్జన ఏర్పాటుచేసి కులసంఘా లన్నింటినీ ఒకే వేదికపైకి ఆహ్వానిస్తామ న్నారు. బిసిలపై తరచూ జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, బలవంతపు భూ ఆక్రమణల గురించి తెలుసుకున్న ఆయన స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం బిసి కమిషన్ ఏర్పాటుచేసి దానికి చట్టబద్ధత కల్పించిందని, బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన బిసి కమిషన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయపోరాటం చేస్తామన్నారు. ఆయన వెంట బత్తల.శ్రీరాములు, ఆదినారాయణ వున్నారు.

పోలి సుబ్బారెడ్డిపై సస్పెండ్ వేటు

వైఎస్సార్ సీపీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గా ఉన్న పోలీ సుబ్బారెడ్డిని వైఎస్సార్ సిపి నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు అలాగే పార్టీ క్రమ శిక్షణ చర్యలను ఉల్లంఘించినందుకు పోలి సుబ్బారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న పోలి సుబ్బారెడ్డి తల్లి రామసుబ్బమ్మను కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు అదే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇటీవల జూన్ 27వ తేదీ పోలి సుబ్బారెడ్డి టీడిపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును కలిసిన విషయం తెలిసిందే. త్వరలో పోలి సుబ్బారెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు స్థానికంగా పొలిటికల్ సర్కిల్ లో చర్చ నడుస్తోంది.

బ్యాంకు వినియోగదారులకు అవగాహన

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె డిసిసి బ్యాంక్ మేనేజర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి సమీపంలోని ఎగువ ఈడిగపల్లిలో బ్యాంకు వినియోగ దారులకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మస్తాన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల వ్యాప్తంగా పలు ఆలయాలతో పాటు గృహాలలో వరలక్ష్మి వ్రతం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ అజంతారాణి కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగృహంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్యులు అమ్మవారిని ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆరోగ్యపురంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వరలక్ష్మీ వ్రతం వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయంతో పాటు తిమ్మసముద్రంలోని చంద్రమౌళీశ్వర ఆలయం నాగారప్పమ్మ ఆలయంతో పాటు పలు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించగా మండల కేంద్రంలోని శివాలయంలో ఉన్న నాగుల రాళ్ల వద్ద నాగుల రాళ్ళకు పూజలు చేసి నాగుల చవితి వేడుకలను మహిళలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పిలేరులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-పీలేరు: పిలేరులోని కావలి పల్లి లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను మరియు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాలను శనివారం అన్నమయ్య జిల్లా డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్: కొండయ్య ఆకస్మికంగా తనిఖీనిర్వహించారు.ఈసందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో హాజరైన రోగుల వివరాలు సంబంధించిన డి.ఈ.ఓ లు ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని,నిర్దేశించిన అన్నిరకాల మందులు ప్రోటోకాల్ ప్రకారం అందుబాటులో ఉంచుకోవాలని,ఓ.పి.సేవలు పూర్తి ఐన తర్వాత మధ్యాహ్నం ఆ గ్రామంలో మంచానికి పరిమిత మైన రోగులు, మరియు హై రిస్క్ గర్భవతుల ఇళ్లను సిబ్బంది తో, మందులతో వెళ్లి సందర్శించి చికిత్స అందిం చాలని సూచించారు.ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం యొక్క రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ పరిశీలిం చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును తనిఖీ చేశారు .సమస్యాత్మక గర్భిణీల సేవలు తనిఖీ చేసి హైరిస్క్ తల్లి నుండి ఆరోగ్యవంతమైన "తల్లి ,బిడ్డ"ను ఆసిస్తూ మెరుగైన సేవల్లో భాగంగా తల్లిబిడ్డ సేవాల్ని ఇంటినుండి ఆసుపత్రికిఅక్కడనుండి ఇంటికి సుఖ ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిన విషయం ప్రతి లబ్ధిదారులు గుర్తించాలని గర్భిణీలకు ఆరోగ్య సిబ్బందికి డాక్టర్ కొండయ్య వివరించారు. ఈకార్యక్రమంలో తలపుల పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, సి.హెచ్.ఓ.నారాయణ ,పర్యవేక్షకులు కుసుమ,ఏ. భార్గవి,సి.హెచ్.ఓ.అయేషా ఆశా కార్యకర్తలు 104 సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యానికె ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-పీలేరు: ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం లో షుగర్,బి.పి,థైరాయిడ్ ,క్యాన్సర్,గుండె జబ్బులు కాదులను గుర్తించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి మరియు పీలేరు నియోజకవర్గ నోడల్ అధికారి మరియు జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ అధికారి డాక్టర్ లోకవర్ధన్ అన్నారు...గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యాని కేఫ్యామిలీడాక్టర్కార్యక్రమం రాష్ట్రప్రభుత్వంప్రారంభించింది .శనివారం పీలేరు మండలము లోని యల్లమంద క్రాస్ లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహన ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడికి హెల్త్ ఐ డి నెంబర్ ఇస్తున్నామని ఈ, ఐ డి ఆధార్ తో లింక్ చేయడం జరుగుతుంది అన్నారు.ఈ హెల్త్ ఐ. డి.(ఆ.భ.కార్డ్) తో దేశంలో ఎక్కడైనా మన హెల్త్ రికార్డ్ లో డేటా చెక్ చెసుకో వచ్చని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ యాప్ లో వివరాలు అన్నీ కుటుంబాల వారీగా అప్డేట్ చేయడం జరుగుతుంది అన్నారు.105 రకాల మందులు,14 రకాల పరీక్షలు, గుండెకు సంబంధించి ఈ.సి.జి.పరీక్షలు కూడా అందుబాటులో ఉంచామన్నారు.గ్రామ ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గురించి తెలిసే విదంగా సచివాలయంలో వైద్యులు, సి.హెచ్.ఓ, ఆరోగ్య కార్యదర్శి, ఆశాకార్యకర్త ల పేర్లు, వారి ఫోన్ నంబర్స్,పేర్లు అన్నీ కనిపించే విదంగా చార్ట్ డిస్ప్లే చేయడం జరుగుతున్నదని అన్నారు. అనంతరం గర్భవతులు తో మాట్లాడి వారికి అందుచున్న సేవలపై వారిని అడిగితెలుసుకున్నారు. మధ్యాహ్నం 1.00 గం సమయానికి మొత్తం 64 మంది కి చికిత్స లు నిర్వహించారుఅనంతరం ఈకార్యక్రమంలో తలపుల పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, ,ఆరోగ్య పర్యవేక్షకులు కుసుమ,,ఎమ్.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ., ఏ. ఎన్.ఎమ్ భార్గవి ఆశాకార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ సాంబశివ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణు గోపాల్ రెడ్డి, గాలిచంద్ర సలీం భాష డిమాండ్ కోరారు. శనివారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ భవణ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ వెంటనే విడుదల చేయాలని, ఈ ప్రభుత్వం ఏర్పాడినప్పటి నుంచి భవన నిర్మాణ కార్మికుల ను చిన్న చూపు చూడడమే కాకుండా సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసిందన్నారు. జీవో నెంబర్ 17 ద్వారా కొట్లాది రూపాయలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాడుకోవడం జరిగిందన్నారు. సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వేణు గోపాల్ రెడ్డి, గాలిచంద్ర, సలీం భాష, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి



విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి రోడ్డు వారి పల్లి సమీపంలో అప్పడాలు ,వడియాల చిరు వ్యాపారి శేఖర్ (61) కారు ఢీకొని శనివారం మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం టి రంగంపేటకు చెందిన శేఖర్ వడియాలు, అప్పలాలు ద్విచక్ర వాహనంలో వేసుకొని నంద్యాల వరకు వెళ్లేవారని తెలిపారు. వ్యాపారం ముగించుకుని తిరుగు ప్రయాణంలో వెళుతుండగా రోడ్డువారిపల్లె వద్దకు రాగానే తిరుపతి వైపు నుంచి ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఆయన మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లాలో బ్యాంకుల వారీగా ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బ్యాంక్ మేనేజర్లుకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధ్యక్షతన బ్యాంకర్లతో డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్ ఆర్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రవేశపెట్టిన "పిఎంఈజిపి, పిఎంఎవై, స్టాండప్ ఇండియా, జగనన్న తోడు, పథకాలకు సంబంధించి అర్హత ఉన్నవారికి, యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం లక్ష్య సాధన కోసం పూర్తి స్థాయి సహకారం అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ముద్ర స్కీము ద్వారా అర్హులయిన వారందరికీ అందాల్సిన రుణాలను అందించడంలో బ్యాంకర్లు లక్ష్యాన్ని అధిగమించా లన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధకం, చేనేత తదితర రంగాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక ప్రగతికి దోహదపడాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల పథకాలను అర్హులయిన లబ్దిదారులకు అందేలా బ్యాంకు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను పిఎంఈజీపి ద్వారా 243 యూనిట్లకు గాను189 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా 2023-24 జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ నాగరాజ, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను కరుణించని నైరుతి రుతుపవనాలు

మరో మారు కరువు కోరల్లో రాయలసీమ - తక్షణ చర్యలు చేపట్టకపోతే ఆందోళన తప్పదు

రాయలసీమ నేటిపారుల ప్రాజెక్టుల పూర్తికి నిధులు నికర జలాలు సాధనకై ఉద్యమం : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమలో నీటి పారుదలా ప్రాజక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఒక్క ప్రాజక్టు కూడా పూర్తి చేసి అదనంగా ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు అందించలేకపోయారు. రాయలసీమ ప్రాజక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడు తున్నా పల్లెత్తు మాట మాట్లాడటం లేదు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం రాయలసీమ ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నాడు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి భాష ప్రాతిపదికన రాష్ట్రాల సాధనకోసం సాగిన ఆంధ్ర రాష్ట్రసాధనోద్యమంలో రాయలసీమ ప్రజానీకం పాల్గొనాలంటే రాయలసీమకు రాష్ట్ర రాజధాని, కృష్ణానీటి కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని 1937లో పెద్దమనుషులు చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. 1951లో కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు అనుమానాలు, అపోహలతో అటకెక్కించబడింది, 1953లో కర్నూలు ఏర్పాటయిన రాష్ట్ర రాజధాని 1956లో హైదరాబాద్కు మార్చబడింది, బళ్ళారి కర్ణాటకలో కలవడం వల్ల తుంగభద్ర జలాశయాన్ని కోల్పోయాము. నీటి వివాదాలపై ఏర్పాటయిన భచావత్ ట్రిబ్యునల్ వల్ల నికర జలాలు కోల్పోయాము, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వల్ల మిగులు జలాలు కూడా కోల్పోయే ప్రమాధం ఏర్పడింది. హక్కులు, అవకాశాలను కోల్పోయిన దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో తగినంత వర్షపాతం నమోదు కావడం లేదు. ఏడాదికేడాది కరువు పీడిత మండలాల సంఖ్య పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే సాగుభూమి పంటలకు నోచుకోక ఎడారిచాయలు అలుముకుం టున్నాయి. వేసవి ఆరంభంలోనే భూగర్భజలాలు గణనీయంగా పడిపోయి గ్రామ సీమలు త్రాగడానికి నీళ్ళులేక పశువులకు మేతలేక కబేళాలకు తరలిపోతున్నాయి. రైతాంగం గ్రామాలు విడిచి కొచ్చిన్, ముంబై, చెన్నై, గల్ఫ్ దేశాలకు వలసపోతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక అధికవడ్డీవ్యాపారుల వేదింపులు తాలలేక అవమానభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాయలసీమకు మశ్చిమాన తుంగభద్ర, ఉత్తరాన కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ పారుతుంటే కళ్ళారా చూస్తూ నీటిని వినియోగించుకోలేని స్థితిలో ఉన్నాము. ఏ ప్రాంతమయినా నీళ్ళు ఉంటే - అభివృద్ధి, అభివృద్ధి ఉంటే - సంస్కృతి అన్న సత్యాన్ని ప్రజానికానికి తెలయజేసి దగాపడ్డ వెనకబడ్డ కరువుసీమకు కృష్ణా జలాల మళ్లింపే ఏకైక శరణ్యమని నిశ్చయించుకుని భారత కమ్యూని స్టు పార్టీ నేతృత్వంలో 1970 - 1990 రెండు దశాబ్దాల పాటు చేపట్టిన వీరోచిత పోరాటాలకు నాటి పాలక ప్రభుత్వాలు నీటి పారుదల ప్రాజక్టులకు శంఖుస్థాపన చేశారు. 38 టియంసిల సామర్థ్యంతో 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలన్న లక్ష్యంతో 1988 నవంబరు 19న గాలేరు నగరి సుజల ప్రవంతికి, 40 టియంసిల సామర్థ్యంతో 6.02లక్షల ఎకరాలకు సాగునీరు, 33లక్షల మందికి త్రాగునీరు అందించేందుకు 1989లో హంద్రీనీవా, 59 టియంసిల సామర్థ్యంతో 5లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు, నీకు 1983 ఏప్రిల్ 27న తెలుగుగంగ ప్రాజక్టు, కృష్ణానీటిలో 39.9 టియంసిలు నికర జలాలు కలిగిన కె.సి కెనాల్ చివరి ఆయకట్టు స్థిరీకరణకోసం 2008లో డిసెంబర్ 23న 2. 95 టియంసిల సామర్థ్యంతో రాజోలి, 0.80 టియంసిల జొలదరాశికి శంఖుస్థాపన చేయబడ్డాయి కానీ నిధుల కేటాయింపుల్లోపాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజక్టులు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల అంచనావ్యయం అమాంతం పెరిగిపోవడమే కాకుండా 2000 సం.రం వరకూ అమలులో ఉన్న భచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల్లో నికర జలాలకు నోచుకోలేకపోయాయి. నీటి పారుదలా ప్రాజక్టులపై మరోమారు ఉద్యమానికి రాయలసీమ రైతాంగం పూనుకోవడంతో ప్రాజక్ట్ పనుల్లో పురోగతి సాధించినప్పటికీ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, పంటకాల్వల ద్వారా ఆయకట్టును అభివృద్ధి చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయి. 2004లో మరోసారి నీటి వివాధాలపై ఏర్పాటయిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మిగులు జాలలను కూడా లెక్కగట్టి రాయలసీమ నీటిపారుదల ప్రాజక్టులపై మరణశాసనం చేసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై మన రాష్ట్రం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీల్ పిటీషన్ విచారణలో ఉండగానే బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన ఎగువ భద్ర ప్రాజక్టు ఎత్తిపోతల పథకానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ హోదా కల్పించడంతో పాటు ప్రస్తుత కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చేసి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు యధావిధిగా అమలు చేయాలని కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసి సీమ పట్ల బిజెపి వైఖరి బయటపెట్టింది. కృష్ణానీటిలో 75% నీటి లభ్యత ఆధారంగా మొత్తం 2130 టియంసిలుగా లెక్కగట్టి కె.సి కెనాల్కు 39.9 టియంసిలు, తుంగభద్ర లో లెవెల్ కెనాలు 29.5 టియంసిలు, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కు 32.5 టియంసిలు, భైరవాని తిప్ప 4.9 టియంసిలు, గాజుల దిన్నె 2.0 టియంసిలు, మైనర్ ఇర్రిగేషన్కు 13.9 టియంసిలు మొత్తం 122.7 టియంసిలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాష్ట్రానికి కేటాయించిన నీటిలో కె.సి కెనాల్ ఆధునీకరణ ద్వారా 11 టియంసిలు, వునరుత్పత్తి ద్వారా 8 టియంసిలు కలిపి మొత్తం 19 టియంసిలు శ్రీశైలం కుడి కాల్వ (ఎస్.ఆర్.బి.సి)కి కేటాయించింది. తుంగభద్ర నుండి కె.సి కెనాలు రావాల్సిన 10 టియంసిలు పెన్నా అహోబిళం (పి.ఏ.బి.ఆర్) కు కేటాయించి అందుకు బదులుగా శ్రీశైలం నుండి 10 టియంసిలు పోతిరెడ్డిపాడు ద్వారా చివరి ఆయకట్టుకు అందించాలని సర్దుబాటు చేసింది. చెన్నై త్రాగునీటి వాటా క్రింద ఉమ్మడి రాష్ట్ర వాటాగా 5 టియంసిలు కేటాయించింది. నిర్మాణంలో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ, వెలిగొండ ప్రాజక్టులను విస్మరించి, మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు కల్పించింది. ఆ కాస్త వెసులు బాటును బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కాలరాస్తూ తీర్పునిచ్చింది. ట్రిబ్యునల్స్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయానికి గురైన రాయలసీమ నీటి అవసరాలు తీరాలంటే గోదావరి నదీజలాలు కృష్ణాకు మళ్లించాలని అందుకోసం పోలవరం పూర్తిస్థాయి నీటిమట్టంతో పూర్తి చేసి కృష్ణా డెల్టా అయకట్టును స్థిరీకరించి శ్రీశైలం నీటిని పూర్తిగా రాయలసీమ వాడుకునే సర్దుబాటు చేయాలని అడుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాద్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. ఒక వైపు కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలు ఎగువన అనుమతుల్లేని అక్రమ ఎత్తిపోతల పథకాలతో నీటిని తోడేస్తూ తమకు కేటాయించిన నీటిని పూర్తిగా వాడుకున్న తరువాతే దిగువకు విడుదల చేసేందుకు అనుమతించాలని డిమాండ్ చేస్తున్నాయి. శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులకు వస్తే కాని రాయలసీమకు నీటిని తరలించే ముఖద్వారం పోతిరెడ్డిపాడుకు నీరందదు, శ్రీశైలం కనీసనీటిట్టం 834 అడుగులకు రాకముందే విద్యుత్ అవసరాల పేరుతో అటు తెలంగాణా, ఇటు ఏపి ప్రభుత్వాలు నీటిని తోడేసుకుపోతున్నాయి. తుంగ భద్ర హెచ్ఎల్సి, ఎల్ఎల్ఎ నుండి రావాల్సిన నికర జలాలు, శ్రీశైలం నుండి రావాల్సిన నికర జలాలు రావడమే గగణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో మిగులు జలాలు అందుతాయన్న గ్యారెంటీ నేటి పాలక ప్రభుత్వాలు కల్పించడంలేదు. రాయలసీమ ప్రాజెక్టుల నీటి అవసరాలకు తగ్గట్టు నిర్మాణం లేదని అందుకోసం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం అవరోదాలతో అర్ధాంతరంగా ఆగిపోయింది. రాయలసీమ ప్రజల చిరకాల కాంక్ష సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల నిర్మాణం ఆచరణలో నిర్మాణానికి నోచుకోవడంలేదు అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు నికరజలాలు సాధనే లక్ష్యంగా ఉద్యమానికి సమాజం అవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సి బాదుల్లా, బందేల ఓబయ్య ఎస్కే మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాధార పంటలపై అవగాహన

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని గోపగుడిపల్లి గ్రామం గొల్లపల్లిలో శనివారం ఎమ్. నరసింహ రాజు వర్షాధార పంటగా సాగు చేసిన వేరుశనగ పంట 60 రోజుల వయసుతో ఉండగా, వర్షాభావ పరిస్థితుల వలన పంట వాడుతుంటే 2% యూరియా ద్రావణం పిచికారి చేయించి రైతులకు అవగాహన కల్గించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. రైతులు ప్రస్తుతం నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన ఎక్కడైనా వేరుశనగ పంట వాడిపోతు వుంటే రైతులు వెంటనే 2% యూరియా ద్రావణం తయారు చేసుకొని పంట పై పిచికారి చేసుకుంటే ఆకులను తడిగా వుంచటం ద్వారా వెంటనే పంట వాడి పోకుండా 7 నుండి 10 రోజుల వరకు పంటను కాపాడుకోవచ్చుననీ అన్నారు. ఈ లోగా వర్షం వస్తే పంట పూర్తిగా నష్ట పోకుండా వుంతుందని అన్నారు. 2% యూరియా ద్రావణం తయారీ విధానం 20 గ్రాముల యూరియా ను ఒక లీటర్ నీటిలో కలిపితే వచ్చే ద్రావణం 2% యూరియా అని రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో రైతు బరోసా సిబ్బంది బి. శ్రీకాంత్, ఏ. అశోక్,రైతులు పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంబించిన మడితాటి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో సుద్దమళ్ళ పల్లె రోడ్డు మార్గంలో నున్న పంచముక ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి సేవా సమితి అద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మడితాటి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటి సభ్యులు ఘనస్వాగతం పలికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .అనంతరం వారిని దుస్సాలవతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరిలో భక్తీ బావం పెంపొందిన్చుకోవలన్నారు .ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ కమిటి సభ్యులకు తెలియజేశారు ..

ట్రానస్పార్మర్ మద్యలో ఇరుక్కున్న పోలీసు వాహనం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి పోలీసు స్టేషన్ కు చెందిన పోలీసులు శనివారం పట్టణంలోని మదనపల్లి రోడ్డులో వున్న ఓ హెూటల్ వద్ద పోలీసు వాహనాన్ని (టాటా సుమో) పార్క్ చేసి భోజనం కోసం హెూటల్‌లోకి వెళ్లారు. అదే సమ యంలో వాహనం హ్యాండ్ బ్రేక్ పెయిల్ కావడం తో అదుపుతప్పి ఎదురుగా వున్న స్కూల్ బోర్డ్ ను ఢీ కొనడమే కాకుండా పక్కనే వున్న విద్యుత్ ట్రాన్సార్మర్ ప్రదేశం మద్యలో ఇరుక్కుంది. ఈ ప్రదేశం నిత్యం రద్దీ ప్రాంతం కావున ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అక్కడున్న వారు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వాహనాన్ని సురక్షితంగా బయటకు తీయడం జరిగింది.

28న పి.ఈ.టి,పి.డిలకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలు

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లా పరిధిలోని పి.ఈ.టి, పి.డి. లకు ఈ నెల 28న స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. గౌరవ పాఠశాల విద్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, ఈ సంవత్సరము నుండి కాంప్లెక్స్ సమా వేశాలు పి.ఈ.టి., పి.డి, లకు కూడా నిర్వహించాలని నిర్ణయించారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పీ.ఈ.టి మరియు పి.డి లకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమావేశాలు ఈనెల 28న ఉదయం 8: 45 నిమిషాల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు క్రింద తెలుపబడినటువంటి కేంద్రాలలో నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్. పురుషోత్తం ఆదేశించారు. 1. పీలేరు నియోజకవర్గం - కోటపల్లి బాలుర ఉన్నత పాఠశాల పీలేరు. 2. మదన పల్లి నియోజ కవర్గం - జడ్పీ ఉన్నత పాఠశాల మదనపల్లి. 3. తంబళ్లపల్లి నియోజకవర్గం - జడ్పీ ఉన్నత పాఠ శాల అంగళ్లు. 4. రాయచోటి నియోజకవర్గం - ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ సర్కిల్, రాయ చోటి. 5. రాజంపేట నియోజకవర్గం - ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజంపేట. 6. రైల్వే కోడూరు నియోజకవర్గం-హెచ్. ఎం.ఎంఉన్నత పాఠశాల రైల్వే కోడూరు. జిల్లాలోని అన్ని యాజమా న్యాల (ప్రైవేటు తప్ప) పి.ఈ.టి, మరియు పీ.డీలు పై సమావేశాల్లో తప్పక పాల్గొని పునఃశ్చ రణ తరగతులను విని వాటిని తమ తమ పాఠశాలలో అమలు అయ్యేటట్లు చేయవలెనని మరియు జిల్లా లోని అందరూ ప్రధానోపాధ్యాయులు తమ పిఈటి మరియు పీడీలు అందరినీ ఈ సమావేశంలో పాల్గొ నట్లుచేయా లనిఆదేశించడంఅయినది. పి.ఈ.టి., పి.డి, లు అందరూ క్రీడా దుస్తులు ధరించి రావాలన్నారు.

మహెూన్నత మానవతా మూర్తి మదర్‌థెరిసా

విశాలాంధ్ర-పులివెందుల: మహెూన్నత మానవతా మూర్తి మదర్‌థెరిసా అని నాగార్జున ఎక్సలెన్సు ఉన్నత పాఠశాల కరస్పాడెంటు కుమార్, స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు కొనియాడారు. స్థానిక ఎక్సలెన్సు పాఠశాలలో శనివారం భారతరత్న, నోబెల్ ప్రధాత,సేవా మాతృ మూర్తి మదర్ థెరిస్సా 113 వ జయంతి వేదుకలు ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కరస్పాండెంట్ కుమార్ మాట్లాడుతూ తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యజించిన మహనీయురాలు. కష్టాల్లో ఉన్న వారికి వెతికి మరీ సాయం చేసిన అమ్మ మథర్ థెరిస్సా అని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం 38 వ జాతీయ నేత్రదాన పక్షోత్స వాలలో భాగంగా విద్యార్థులకు ఏర్పాటు నేత్రదానం పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో చదువుతూ ఈ మధ్య కాలంలో మరణించి నేత్రదానం చేసిన చిన్నారి యజ్ఞ శ్రీ ఆత్మ శాంతి కోసం మౌనం పాటించి నివాళులార్పించారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి రూపంలో మనిషికి చేసే అన్ని దానాలు గొప్పవే అని, కానీ కంటి చూపు లేక చీకట్లో ఉన్న వారికి, చూపు ఇచ్చి వెలుగు ప్రసాదించే బృహత్కార్యమని, మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే కార్నియా లను దానం చేసే ప్రక్రియ ను ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకుని అంధ రహిత సమాజం నిర్మాణం కొరకు నేత్రదానం పై అపోహలు వీడి అవగాహనతో నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించినప్పుడు వారికి అవగాహన కల్పించి నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలిపిన అనంతరం 9966509364 లేదా 9121667534 లకి సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియాలను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో..

స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా పులివెందుల పట్టణం పరిధిలో ఉన్న వికలాంగులు గుర్తించి వారికి ఏబీఎన్‌హెచ్‌పపీసీఎస్ అధినేత్రి భవ్య దొండ్లవాగు నిత్యవసర సరుకులు అందజేసి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథ రెడ్డి, పులివెందుల నాయిబ్రాహ్మణ నాయకులు వెల్పుల జగన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నోబెల్ ప్రధాత, సేవా మాతృమూర్తి మదర్‌థెరిసా 113 జయంతి వేడకలను కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిసా మహెూన్నతమై మానవతా మూర్తి అన్నారు. సామాజిక సేవల్లో ప్రార్థించే పెదవులు కన్నా సాయపడే చేతులు మిన్న అని థెరాసి నిరూపించారన్నారు. కుష్టు రోగులకు శాంతినగర్, బిక్షగాళ్లకు, దేశదిమ్మర్లకుప్రేమనివాస్, అనాథలకు శిశుసదనాలు నిర్మించి దరిద్ర నారాయణుల్లో భగవంతుడిని దర్శించిన మదర్‌థెరిసా జీవితం అందరికీ ఆదర్శం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.